ప్రజాశక్తి

గురువారం 16 ఫిబ్రవరి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

గ్రామ పంచాయతీ

ఉప ఎన్నికలకు సన్నాహాలు

- ఈ నెల 27 తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటన
- రెండు సర్పంచ్ పదవులు, 32 వార్డు సభ్యుల పదవులకు త్వరలో ఎన్నికలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

గ్రామ పంచాయతీల్లో ఖాళీగా ఉన్న సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. కృష్ణాజిల్లాలో రెండు సర్పంచ్ పదవులు, 32 వార్డు సభ్యుల పదవులు ఖాళీగా ఉన్నాయి. గతంలో సర్పంచులుగా ఎన్నికైన గూడూరు మండలం కోకనారాయణపాలెం సర్పంచి బండి రమేష్, పెడన మండలం కొంగంచెర్ల సర్పంచి లోయ రాజేశ్వరి మతి చెందారు. ఈ రెండు గ్రామాల సర్పంచ్ పదవులకు ఎన్నికలు జరగాల్సి ఉంది. పలు పంచాయతీల్లో 32 వార్డులు ఖాళీగా ఉన్నాయి. 24 మంది వార్డు సభ్యులు మతిచెందారు. మరో ఏడుగురు రాజీనామా చేశారు. గత ఎన్నికల్లో ఒక వార్డుకు నామినేషన్లు దాఖలు కాలేదు. మతి చెందిన వారిలో ఏడుగురు ఉప సర్పంచ్‌లున్నారు. మల్లవల్లి, ఏ సీతారాంపురం, ఓగిరాల, వీరవల్లి అంపాపురం, చిన్నఅవుటుపల్లి, కొండపావులూరు, ముస్తాబాద, వేమవరం, గడిపూడి, ఉలవలపూడి, ఎస్.దగ్గుమిల్లి, పుట్టగుంట, పాములపాడు, వెంట్రప్రగడ, తోటగుంట, ఎన్‌ఏ పేట, గారపాడు, తేలప్రోలు, చిన్న తుమ్మిడి, బంటుమిల్లి, పోలవరం, జక్కంచర్ల, ఆకులమన్నాడు, చెరుకుమిల్లి, కాకర్లమూడి, తెన్నేరు, పొద్దుటూరు, కంకిపాడు, ఏ.పాలెం, పెదవోగిరాల, గండిగుంట పంచాయతీలకు సంబంధించి ఒక్కో వార్డు స్థానం ఖాళీగా ఉంది. జనవరి ఐదో తేదీన కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటర్ల జాబితా ఆధారంగా ఖాళీ అయిన స్థానాలకు ఓటర్ల జాబితాలను తయారు చేస్తున్నారు. ఓటర్ల తుది జాబితాను ఈనెల 27న ప్రకటించనున్నారు. అనంతరం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది.

ఎంసిఎ విద్యార్థులను ఢీకొన్న టిప్పర్

ఒకరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు,

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

బందరు మండలం కృష్ణా యూనివర్సిటీ సమీపంలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. యూనివర్శిటీలో తరగతులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై నగరానికి వస్తున్న ముగ్గురు విద్యార్థులను టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో ఎంసీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గణేష్, దీపిక, సుప్రజలకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి విద్యార్థులు హుటాహుటీన ప్రమాదానికి గురైన ముగ్గురిని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో గణేష్, సుప్రజలను విజయవాడలోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలోనే గణేష్ మతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. మృతిచెందిన విద్యార్థి అద్దంకి గణేష్‌గా గుర్తించారు. బందరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదాలకు నిలయంగా రహదారి

డిసెంబర్ 14వ తేదీ గణపతి నగర్‌కు చెందిన చిలకలపూడి సాయిబాబు యూనివర్శిటీ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. వెన్నుముక విరగడంతో మెడ కింద నుండి శరీర అవయవాలు పనిచేయటం లేదు. ఇప్పటికీ విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గతంలో ఇదే రహదారిపై టిప్పర్ అదుపుతప్పి ఏడు విద్యుత్ స్థంభాలను ఢీకొట్టిన విషయం తెలిసిందే.

మెరుగైన వైద్యాన్ని అందించాలి: ఎస్ఎఫ్ఐ

తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న యూనివర్శిటీ (మిగతా 6లో)

మైలవరం మండలం చంద్రగూడెంలో మల్లె తోటలను పరిశీలిస్తున్న నాయకులు

మల్లె, మామిడి రైతులను ఆదుకోవాలి

ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య

ప్రజాశక్తి-మైలవరం, రెడ్డిగూడెం, ఎ.కొండూరు, గంపలగూడెం

తెగుళ్లతో నష్టపోయిన మల్లె, మామిడి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రెడ్డిగూడెం, మైలవరం, ఎ.కొండూరు, గంపలగూడెం మండలాల్లో ఎపి రైతు సంఘం నాయకులు బుధవారం పర్యటించారు. మల్లె, నల్లి వల్ల పంట దిగుబడి రాక దెబ్బతిన్న మామిడి తోటలను నాయకులు పరిశీలించారు. పంటలకు పెట్టుబడులు కూడా రావడం లేదని, తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు నాయకుల ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పించాల్సిన అధికారులు పత్తా లేకుండా పోయారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై కపటప్రేమ చూపిస్తున్నాయని విమర్శించారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పించి ప్రభుత్వాలే కొనుగోలు చేసి డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నల్లి బారి నుంచి పంటను కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున మందులు పిచికారీ చేసి మామిడి రైతులు ఆర్థికంగా నష్టపోయారని తెలిపారు. గడిచిన మూడు సంవత్సరాలుగా మామిడి, మిర్చి పంట పండించే రైతులు నల్లి, తామర పురుగు లాంటి నివారణలేని తెగుళ్ల వల్ల నష్టాల ఊబిలో కూరుకుపోయారన్నారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవటానికి రైతులు రాజకీయాలకతీతంగా ఆందోళనా కార్యక్రమాలకు సిద్ధం కావాలని, రైతులు ఉద్యమిస్తేనే ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందని అన్నారు. త్వరలోనే మామిడి, మిర్చి రైతులతో సదస్సు నిర్వహించి మామిడి రైతులు పడుతున్న ఇబ్బందులపై జాతీయ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. నష్టపోయిన మామిడి రైతుకు ఎకరానికి రూ.లక్ష పరిహారం ఇవ్వాలని (మిగతా 6లో)

గృహ నిర్మాణాల్లో అలసత్వం వద్దు : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ: గృహ నిర్మాణాల లక్ష్య సాధనలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను హెచ్చరించారు. జిల్లాలో జగనన్న గృహ నిర్మాణాల ప్రగతిపై స్థానిక కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, మున్సిపల్ కమీషనర్లు, యంపిడివోలు, స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఇంజనీరింగ్ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో జగనన్న కాలనీలలో నిర్మిస్తున్న గృహాలలో ఉగాది నాటికి సుమారు 16 వేలకు పైగా గృహాలలో లబ్దిదారులతో గృహ ప్రవేశాలు జరిపించాలని లక్ష్యంగా నిర్ధేశించుకున్నామన్నారు. ఇప్పటికే 7,821కు పైగా గృహ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంకా వివిధ దశలలో ఉన్న 8,526 గృహాలతో పాటు తుది దశలో ఉన్న 2,615 గృహాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తుది దశ నిర్మాణంలో ఉన్న గృహాలకు చెందిన లబ్దిదారులతో తక్షణమే ముఖాముఖి మాట్లాడి నిర్మాణం పూర్తి చేయడంలో వారికి ఎదురవుతున్న సమస్యలను గుర్తించాలన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి సాధ్యమైనంత త్వరలో నిర్మాణాలను పూర్తి చేసి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 3,405 గృహాలు రూఫ్ లెవల్ దశలో ఉన్నాయని, 2,506 గృహాలు రూఫ్ లెవల్ నుండి రూఫ్ కాస్టింగ్ దశకు చేరుకోవడం జరిగిందన్నారు. నిర్మాణాలను పూర్తి చేయడంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పిడి శ్రీదేవి, డిఇ రవికాంత్, కలెక్టరేట్ భూ విభాగ సూపరిండెంట్ యం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధి కోర్సులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్

మాట్లాడుతున్న ఎస్‌సి కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మారుతున్న టెక్నాలజీ, నూతన విద్యావిధానాన్ని అనుసరించి సరికొత్త కోర్సులు ప్రవేశ పెట్టడం ద్వారా ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ కోరారు. కృష్ణా యూనివర్శిటీలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ యూనివర్శిటీలో క్యాంటీన్, బస్సు, వసతి గృహ సదుపాయాలు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని విసి కె.రామ్మోహనరావును కోరారు. కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలకు సంబంధించిన 110 జీవో అమలు చేయాలనీ, అధ్యాపకేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సూచించారు. యూనివర్శిటీలో జాతీయ సమైక్యతను పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. యూనివర్శిటీలో ఎస్‌సీ సెల్‌ను బలోపేతం చేయాలనీ, అంబేద్కర్ చైర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. విసి కె.రామ్మోహనరావు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నత (మిగతా 6లో)

లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలి : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్దేశించుకునే సమయంలో తాము అనుకున్న లక్ష్యాలని సాధించేందుకు నిరంతరంగా కృషి చేయాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని సీతారామపురం కొత్త కళ్యాణమండపంలో బుధవారం జేఆర్‌సి, విశ్వభారతి మెగా ఫెస్ట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జెఆర్సి విశ్వభారతి విద్యాసంస్థలు జగ్గయ్యపేట ప్రాంతంలో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి ఆదర్శనీయమని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు పూర్తి లాభాపేక్షతో కాకుండా నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ సేవ భావంతో ముందుకు పోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం, అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్య తదితర పథకాలను అమలు చేయడంతో పాటు నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలనే మార్చివేసి విద్యారంగంలో సంస్కరణలు చేపట్టిం దన్నారు. అనంతరం బంగారు పతకాలను, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, కౌన్సిలర్ తన్నీరు నాగేంద్ర, కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

మహిళలకు భద్రత కల్పించడంతో ప్రభుత్వం విఫలం : టిడిపి

ప్రజాశక్తి-నందిగామ : ముఖ్యమంత్రి తాడేపల్లి రాజప్రసాదానికి కూతవేటు దూరంలో దళిత మహిళ ఎస్తేరు రాణి హత్యపై రాష్ట్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ రాష్ట్రంలో మహిళలకు భద్రత కల్పించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల నేతలు, స్థానిక తెదేపా నేతలతో కలిసి ఆర్డీఓ రవీంద్రబాబుకి వినతిపత్రం బుధవారం అందజేశారు. అనంతరం సౌమ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నివాసంకి అత్యంత దగ్గరలో ఇలాంటి సంఘటన జరగడం దారుణం అన్నారు. అందులో ఒక మహిళ హోమ్ మంత్రి గా ఉన్న ఈ రాష్ట్రంలో దాదాపు 500 పైగా మహిళలు ముఖ్యంగా దళిత,బీసీ,మైనారిటీ మహిళల మీద దాడులు జరిగితే ఒక్క సంఘటన లో అయినా చర్యలు తీసుకోక పోవడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి సమాజంలో ఇలాంటి సైకో పరిపాలనలో ఉన్నందుకు ప్రజలు సిగ్గు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లోన తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేతిసంచులు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని గౌరవరం గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు రుణాలు తీసుకున్న రైతులకు, డిపాజిట్ దారులకు బుధవారం కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మరియు గౌరవరం గ్రామ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో చేతి సంచులు, క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్పర్సన్ సయ్యద్ బాల్ సైదా, డైరెక్టర్లు గుడికందుల వెంకటేశ్వర్లు, కత్తుల రమేష్, రోశమ్మ, రైతు నాయకులు కందుల నర్సిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బూతుకూరి శ్రీనివాసరెడ్డి, సామినేని వీరభద్రరావు, సామినేని కిరణ్ కుమార్, బూతుకూరి కోటిరెడ్డి, కక్కెర వెంకటరమణ, నెట్టెం గురునాథం, గోల కష్టయ్య, షేక్ ఖాసిం, చావా వెంకటశివ, రైతులు పాల్గొన్నారు.

స్వార్ధ రాజకీయాలు విడనాడి గెలుపుకు కృషి చేయాలి : స్వామిదాస్

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరులోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం బుధ వారం టిడిపి విజయవాడ పార్లమెంట్ అధ్య క్షుడు నెట్టెం రఘురాం పర్యవేక్షణలో జరిగింది. నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దేవదత్ మద్దతుతోనే టిడిపి సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు బండి శివకేశవ్ అసభ్య పోస్టులు పెడు తున్నాడని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య బహిరంగంగా ఆవేదన వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అధికారంలో రావాలి తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మె ల్యేగా ఓడిపోవాలని కోరుకునే నాయకులు ఇక్కడ ఉన్నారని స్వామిదాస్ ఆవేదన చెందారు. ఇటువంటి స్వార్ధ రాజకీయాలను విడనాడి పార్టీ అభ్యర్థి గెలుపు కు కలిసికట్టుగా పని చేయాలని స్వామి దాస్ కోరారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కాకుండా కేవలం కాగితాల్లో చూపెట్టి పై కమాం డ్ కు పార్టీ బలో పేతంగా ఉందని చూపిస్తున్నారని పేర్కొన్నారు. నెట్టెం రఘురాం మాట్లాడుతూ అనుచిత పోస్టులు పెడుతున్నశివకేశవ్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటిం చారు. ఇకనుంచి పార్టీకి నష్టం కలిగించే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేద న్నారు. నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పరిటాలలో 'గడపగడపకూ మనప్రభుత్వం'

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కంచికచర్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. కంచికచర్ల మండలం పరిటాలలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరును లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళులా భావించి జగన్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పట్టించుకోలేదన్నారు. టిడిపి కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందించారన్నారు . అభివృద్ధి పేరుతో టిడిపి నాయకులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి షేక్ బషీర్, సర్పంచ్ యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, ఎంపీటీసీ కర్ల రాధిక, రామకృష్ణ, వైసిపి నాయకులు చింతా రవి, మార్త శ్రీనివాసరావు, కార్యదర్శి మీర్జావలి తదితరులు పాల్గొన్నారు.

పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని 9వ వార్డు చింతలతోపుకు చెందిన పలువురు టిడిపికి చెందిన కార్యకర్తలు వైసిపిలో బుధవారం చేరారు. వార్డుకు చెందిన చింతల అబ్బులు, జ్యోతి, ఫణి, నాగసాయి లు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రభుత్వ విప్ ఉదయభాను స్వగృహంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు సమక్షంలో వైసిపిలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లయన్ సుబ్బారావు, మామిళ్ళపల్లి శ్రీనివాసరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమవారం నుండి ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు కోచింగ్ ప్రారంభించడం సంతోషకరమైన విషయమని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నందిగామ ఆర్డిఓ రవీంద్ర రావు, నందిగామ ఎసిపి జి. నాగేశ్వరరెడ్డిలు కోరారు. నందిగామలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించ బోతున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు కరపత్రాలను నందిగామ ఆర్డిఓ రవీంద్రరావు, ఎసిపి జి.నాగేశ్వరరెడ్డి, మరియు నివాస్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు సిస్టర్ మాధురి సమక్షంలో ఘనంగా బుధవారం ఆవిష్కరించారు. సోమవారం నుండి నందిగామ పాత కరెంట్ ఆఫీస్ బజారులో ని వినిఫినిత్ కార్యాలయంలో ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు బాష పై శిక్షణ ఇవ్వటం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా స్పోకెన్ ఇంగ్లీషు కోచింగ్ ఇవ్వబడును అని, మొదటి బ్యాచ్ 35 మందికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ది న్యూఇండియా జర్నలిస్టుల వెల్ ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పఠాన్ మీరా హుస్సేన్ ఖాన్, గటి డబ్ల్యూజెఎఫ్ ఫెడరేషన్ నాయకులు ఆకుల వెంకట నారాయణ, నందిగామ జర్నలిస్టుల సంక్షేమ యూనియన్ అధ్యక్షులు వెలది సుగుణ శేఖర్ రావు,సీనియర్ జర్నలిస్టు డా.ఘంటా విజయ్ కుమార్, వినిఫినిత్ లీడర్స్ పి.వీరబాబు, శ్రీనివాస రాజు, కొత్తా గోపిచంద్ , జర్నలిస్టులు సైదాఖాన్, ఖాజా,ఇమామ్ జాని , పఠాన్ కరీముల్లా, ముస్తాఫ్, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు కోచింగ్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ధాన్యం డబ్బులు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం నందు బుధవార రైతులు, రైతు నాయకులు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ధాన్యం రైతులకు వెంటనే బకాయి డబ్బులు చెల్లించాలని ఆర్డీవో రవీంద్ర బాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు జరిగి రెండు మూడు నెలలు కావస్తున్న ఇంకా రైతులు ఖాతాకు డబ్బులు జమ కాలేదు అన్నారు.రైతును కంటతడి పెట్టిన ఏ ప్రభుత్వం నిలబడదన్నారు. రైతులు వారి గోడును వెల్లబోసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరంకి వీరస్వామి, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు తోట నాగమల్లేశ్వరరావు, కాసర్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధిక బిల్లుల నెపంతో విద్యుత్తు నిలుపుదల

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : అవగాహన లోపంతో ఎస్సీల నివాస ప్రాంతాలపై విద్యుత్ అధికారులు కొరడా ఝళిపిస్తున్నారు. కొన్నేళ్లుగా 200 యూనిట్లు లోపు విద్యుత్తును వినియోగించుకునే ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి బిల్లులు చెల్లించనవసరం లేదంటూ ప్రభుత్వాలు చెబుతూ వస్తున్నాయి. అయితే గత కొంతకాలంగా మండలంలో ఉన్న విద్యుత్ అధికారులు అధిక ఉత్సాహాన్ని చూపుతూ ఎక్కువ విద్యుత్తు వినియోగించుకుంటున్నారు అనే నెపంతో గృహాలకు ఉన్న విద్యుత్ మీటర్లను నిలుపుదల చేస్తూ విద్యుత్ అధికారులు హల్చల్ చేశారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఈ విధంగా మీటర్లు తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఎస్సీ ఏరియా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న బకాయిలను వాయిదా పద్ధతిలో కట్టుకునేందుకు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, బకాయిలు కూడాను వసూలు చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపడితే ఎవరికి ఎలాంటి సమస్య ఉండదని వినియోగదారులు కోరుతున్నారు. కనుక ఉన్నతాధికారులు ఈ విషయం సరైన చర్యలు చేపట్టి ఎస్సీ నివాస ప్రాంతాలలో పలు రకాల అవగాహన కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజల చర్చించుకుంటున్నారు. అలా కాకుండా ఉన్నపలంగా విద్యుత్తును తొలగిస్తే ఇంట్లో ఉన్న చిన్న పిల్లలు దోమలు తాకిడికి చెమట బాధకు తట్టుకునే పరిస్థితి లేదని కనిక అధికారులు సరైన నిర్ణయం తీసుకొని అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని 6వ వార్డులో 15వ ఆర్థికసంఘం నిధులనుండి కాకానినగర్ గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఆర్టీసీ కాలనీ రహదారి చివర వరకు సుమారుగా 15లక్షల రూపాయలతో 320 మీటర్ల సిమెంట్ రోడ్డుకు బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో చాలా చోట్ల సిమెంట్ రోడ్స్ లు, డ్రైనేజ్ లు ఏర్పాటుచేశామని, రాబోయే రోజుల్లో అవసరమైనా చోట్ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, మున్సిపల్ స్టాండింగ్ మెంబెర్ లక్ష్మీ నారాయణ, కౌన్సిలర్స్ మనోహర్, రోషయ్య, కమీషనర్ శివకోటేశ్వరరావు, కో అప్షన్ ఖాదర్ బాబు, వార్డ్ వైసీపీ నాయకులు చిరంజీవి, శ్యాంలక్, నాగయ్య పాల్గొన్నారు.

విద్యార్థి మృతికి ప్రభుత్వానిదే బాధ్యత : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : కృష్ణా యూనివర్సిటీ యువకుడి మతికి అధికారపార్టీ బాధ్యత వహించాలని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నంలో కృష్ణా యూనివర్సిటీ వద్ద ట్రిప్పర్ బుధవారం అదుపుతప్పి యూనివర్సిటీ లో విద్యార్థి వాహనాన్ని డీ కొట్టడంతో వాహనంలో ప్రయాణిస్తున్న ఎంసిఏ విద్యార్థులు గణేష్, దీపిక, సప్రజలకు తీవ్ర గాయాలయ్యాయని తీవ్రంగా గాయపడిన విద్యార్థి గణేష్ ను విజయవాడకి తరలించడంతో అక్కడే ఆసుపత్రిలో మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారన్నారు. మచిలీపట్నంలో చికిత్స పొందుతున్న విద్యార్థులను మాజీమంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ విద్యార్థి మృతికి అధికార పార్టీయే బాధ్యత వహించాలన్నారు. ఓవర్ లోడ్లు వేసి మట్టిని తరలించుకుపోతుంటే అధికారులు కమీషన్లకు కక్కుర్తి పడడంతో రహదారులన్నీ గుంతల మయం అయ్యాయన్నారు, యూనివర్సిటీ రోడ్‌కు గతంలోనే 3.4 కిలోమీటర్ల పరిధిలో రూ.14 కోట్ల వ్యయంతో నాలుగు లైన్ల రోడ్డు శాంక్షన్ అయినా ఇంతవరకు రోడ్డు వేయలేదన్నారు. ఆ రోడ్డుపై ప్రమాదాలు ప్రతిరోజూ సాధారణం అయిపోయాయిన, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , ప్రభుత్వం ఈ దారిమీద, అక్రమంగా తరలిస్తున్న మట్టిమీద దష్టి పెట్టీ ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోంటర్ దేవరపల్లి అనిత, మాజీ మత్స్యకార జిల్లా అధ్యక్షుడు రమేష్ ఉన్నారు.

గాయపడిన వారిని పరామర్శిస్తున్న కొల్లు రవీంద్ర

వైభవంగా వీరమ్మ వసంతోత్సవం

ప్రజాశక్తి-ఉయ్యూరు

వీరమ్మ వసంతోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. పదిహేను రోజులు తిరునాళ్ల ముగించుకుని గండదీపాల భక్తులు వెంటరాగా డప్పు వాయిద్యాల నడుమ గ్రామోత్సవం జరపుకుని మెట్టినింటికి చేరుకున్న అమ్మవారికి పారుపూడి వంశస్తుల ఆడ పడుచులు, మహిళా భక్తులు నీటి బిందెలతో స్వాగతం పలికి అమ్మవారి పల్లకితో పాటు వచ్చిన వారితో వసంతం ఆడారు. బిందెలతో నీరు తీసుకువచ్చి అమ్మ వారికి పల్లకికి చారపోశారు. పట్టణ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బాదంపాలు పంపిణీ

వీరమ్మ వసంతో త్సవంలో భక్తులకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బాదంపాలు పంపిణీ చేశారు. తిరునాళ్ల ముగించుకుని మెట్టినింటికి చేరుకున్న వీరమ్మ పల్లకి వెంట వచ్చిన గండదీపాల భక్తులు, వసంతోత్సవ మహిళలకు క్లబ్ సభ్యులు ధర్మారావు, కుటుంబ సభ్యులు, బెజవాడ నాగభూషణరావు పాల్గొని సేవలందించారు. వేసవి ఎండ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో అమ్మవారి భక్తుల దాహార్తి తీర్చేందుకు తోచినవిధంగా నే వ చేయడం మహాభాగ్యంగా భావిస్తున్నట్లు ధర్మారావు తెలిపారు.

బుద్ధప్రసాద్ అవాస్తవాలు మాట్లాడడం తగదు

ప్రజాశక్తి-చల్లపల్లి : చింతలమాడ దళితవాడ బాధితుల గురించి అవాస్తవాలు మాట్లాడటం మండలి బుద్ధ ప్రసాద్ కు తగదని వైఎస్సార్సీపీ కష్ణా జిల్లా లీగల్ సెల్ సభ్యులు మోపిదేవి ద్వారకా నాథ్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ చింతల మడ దళితవాడ ప్రజలు తొమ్మిది నెలల క్రితం పెళ్లికి వెళ్తూ ప్రమాదానికి గురి అయిన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు వెంటనే పోలీసులు, డాక్టర్లు, ఇతర అధికారులను అప్రమత్తం చేశారు అన్నారు.వెంటనే తన అనుచరులతో సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో మతులకు పోస్టు మార్టం నిమిత్తం అక్కడి నుంచి ఇద్దరు డాక్టర్లను ఎమ్మెల్యే తనకారులో అవనిడ్డ ఆసుపత్రికి తీసుకొచ్చి వెంటనే పోస్టుమార్టం అయ్యే విధంగా దగ్గరుండి పర్యవేక్షించి, మతి చెందిన వారి అంత్యక్రి యలకు ఒక్కో కుటుంబానికి తక్షణమే తన సొంత డబ్బులు రూ.10 వేల నగదు పంపించా రన్నారు. ఇవేమి తెలియని బుద్ధ ప్రసాద్, టీడీపీ నేతలు 9 నెలల తర్వాత చింతలమడ దళితవాడ బాధితులకు దగ్గరకు వెళ్లి రాజకీయ హడావిడి చేయడం హాస్యా స్పదంగా ఉందన్నారు. ప్రమాదం జరిగిన 9నెలలు తర్వాత చింతలమడ బాధితులు టీడీపీ నేతలకు గుర్తుకు రావటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ద్వారాకనాథ్ పేర్కొన్నారు.

మహాశివరాత్రికి ప్రత్యేక బస్సు సర్వీసులు : డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 18వ తేదీ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అవనిగడ్డ, చల్లపల్లి, కోడూరు, నాగాలంక ఇతర ప్రాంతాల నుండి పెదకళ్లేపల్లికి వచ్చి యాత్రికుల కోసం అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి 18 వ తేదీ సాయంత్రం వరకు అవనిగడ్డ చల్లపల్లి మచిలీపట్నం నుండి ఈ బస్ సర్వీసులు ఉన్నట్లు చెప్పారు. డిపో నుండి వివిధ రూట్లలో 30 బస్సులు నడిపేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత సంవత్సరం వసూలు చేసిన చార్జీలు ఈ సంవత్సరం కూడా వసూలు చేయడంతో పాటు చార్జీల్లో ఎటువంటి పెరుగుదల లేకుండా చూస్తామని చెప్పారు. అదేవిధంగా నాగాయలంక మండలం సంగమేశ్వ రానికి కూడా రెండు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు చెప్పారు కావున భక్తులు యాత్రికులు ఈ సౌకర్యాన్ని సద్విని యోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

రోడ్డు మరమ్మతు పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-పెడన : పెడన పట్టణం బంటుమిల్లి రోడ్డు కూడలి నుంచి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వరకు ఉన్న ప్రధాన రహదారి గుంతలు పడి వాహనచోదకులు, ఆసుపత్రికి వెళ్ళే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే సంగతి స్థానికులు మంత్రి జోగి రమేష్ దష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి రోడ్డకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ బళ్ళ జ్యోత్స్న రాణి గంగయ్య దగ్గరుండి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మచిలీపట్నం -గుడివాడ ప్రధాన రహదారి నందు పెడన శివాలయం నుండి పెద్ద మసీదు వరకు గుంతలు పడిపోయిన రోడ్డు మరమ్మత్తు వర్క్ ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు 17వ వార్డు కౌన్సిలర్మెట్ల గోపి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ రాహెతున్నిసా, ఐదో వార్డు సచివాలయం కన్వీనర్ ఎస్.కె న్యూరుద్దీన్,మరియుపట్టణ నాయకులు పాల్గొన్నారు.

రంగన్నగూడెం మాజీ సర్పంచ్ గోపాలరావు మృతి

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామానికి సుదీర్ఘకాలం గ్రామ సర్పంచ్ గా పనిచేసిన వయోవద్ధులు, సీనియర్ తెలుగు దేశం నాయకులు మైనేని గోపాలరావు అనారోగ్యంతో చిన్నఅవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ హాస్పిటల్ లో గత పది రోజులుగా కాలిన గాయాలతో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. గోపాలరావు భౌతిక కాయాన్ని ఆయన స్వగహానికి తీసుకురాగా గ్రామ ప్రముఖులు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగా మణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, చెన్నుబోయిన శివయ్య,యనమదల వెంకయ్య రావు, తదితరులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వైఎస్సార్ బీమా అందజేత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 1వ వార్డులో సోమవారం గుండె పోటుతో నాగం వాసు మతి చెందగా వారి కుటుంబానికి బుధ వారం కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైని వైయస్సార్ బీమా 10 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వెన్న షైనీ మాట్లాడుతూ నాగం వాసు కు వైఎస్ఆర్ బీమా లక్ష రూపాయలు శాంక్షన్ కాగా మట్టి ఖర్చుల నిమిత్తం ప్రస్తుతానికి 10 వేలు తక్షణ సహాయంగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బడే హేమ గంగాధర్, సచివాలయ సిబ్బంది, వాలంటరీ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కోర్సుల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు పాలీసెట్-2023 గోడ పత్రికను ప్రిన్సిపాల్ అట్లూరి పద్మావతి బుధ వారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గన్నవరం పాలిటెక్నిక్ కళాశాల నందు ప్రస్తుతము మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ కోర్సులు అందు బాటులో ఉన్నాయన్నారు. త్వరలో మరో రెండు కోర్సులు కంప్యూటర్ మరియు ఎలక్ట్రానిక్స్ రానున్నాయని తెలిపారు, జాతీయ గుర్తింపు పొందిన ఈ కళాశాలలో అత్యాధునిక సదుపాయాలతో గల లాబరేటరీలు నిష్టార్థులైన సీనియర్ ఆధ్యాపకులు, అందుబాటులో ఉన్నార న్నారు. ఈ ఏడాది మే 10 వ తారీఖున పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్ష జరుగుతుందని తెలిపారు, ఈ అవకాశాన్ని గన్నవరం పరిసర ప్రాంత విద్యార్థులు వినియోగించుకుని సాంకేతిక విద్యను అభ్యసిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి వివి కష్ణమోహన్, సీనియర్ అధ్యాపకులు వి ఎలీషా, రామకష్ణ రాజు, అధ్యాపకులు భార్గవ్ మరియు అరవింద్ పాల్గొన్నారు

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం చిల్లకోడు మండల జడ్పిటిసి మన్యం సీనయ్య కుర్చీలో మూత్రం పోసి అవమానించడాన్ని జై భీమ్ భారత్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు సముద్రాల అంబేద్కర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన నేటికీ సామాజిక అణిచివేత అస్పృశ్యత కొనసాగడంతో పాటు ఎస్సీ వర్గాల వారు ప్రజాప్రతినిధులుగా ఉండడానికి కూడా వీల్లేని పరిస్థితులు అగ్రకుల దురంకారులు కల్పిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గాలు తమ వారుగా చెప్పుకుంటూ వారికి జరుగుతున్న అన్యాయాలు అవమానాల విషయంలో నోరు మెదకపోవడం విచారకరమన్నారు. అందువల్ల ఇటువంటి చర్యలు పునరావృత్తం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని, ఈ చర్యకు పాల్పడ్డ దోషిని పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని అంబేద్కర్ కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ సభ్యులు రవి ప్రబంధకం శ్రీనివాసరాజు గురువింద పల్లి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

భక్తి శ్రద్ధలతో ఉరుసే ముబారక్

ప్రజాశక్తి-పెడన : పెడల మండలం ఉరివి పంచాయతీ శివారు గాయం పాడులో ఉరుసే ముబారక్ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధతో నిర్వహించారు. దర్గా అభివద్ధి కమిటీ (గాయంపాడు విజయవాడ) ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. హజరత్ మౌలా అలీ జన్మదినోత్సవం పేరిట ఈ ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా జెండా ఊరేగింపు (సందల్) దీపారాధన నిర్వహించారు. అలాగే మిలాద్ కార్యక్రమాన్ని కూడా జరిపారు. ఈ సందర్భంగా దర్గా పరిసరాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. అలాగే వేలాదిమందికి అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల మతాలకు అతీతంగా ప్రజలు హాజరయ్యారు. దర్గా అభివద్ధి కమిటీ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్ (హాంది)కార్యదర్శి దాదా (బాషా)జాయింట్ సెక్రెటరీ బగ్బుల్ హుస్సేన్ (ఆర్ టి సి) కోశాధికారి కోశాధికారి రహమాన్ బేగ్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి కారుమూరి దంపతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర పౌరసరఫరాలు, విని యోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు దంపతులు బుధవారం శ్రీ అమ్మవారి దర్శనార్థము ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనము కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

దుర్గమ్మ ఆలయానికి ఎస్‌విబిసి టిటిడి అడ్వైజర్ దుర్గారావు :

దుర్గమ్మ దర్శనార్థం ఎస్‌విబిసి టిటిడి అడ్వైజర్ దుర్గారావు శ్రీ అమ్మవారి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు వీరికి వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. అనంతరం వీరు ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబుని కలిసి ఆలయం నందు నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమముల గురించి చర్చించారు.

అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు కాండ్రేగుల రవీంద్ర, పేరాబత్తుల రమణ తదితరులు

పేదల ఆకలి తీర్చేందుకే మొబైల్ అన్న క్యాంటీన్ : టిడిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పేదల ఆకలి తీర్చేందుకే మొబైల్ అన్న క్యాంటిన్ ఏర్పాటు చేసినట్లు తెలుగు దేశం పార్టీ యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర అన్నారు. కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంఛార్జి బుద్ధా వెంకన్న, తెలుగుదేశం పార్టీ బీసీ మైనార్టీ నాయకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ 96వ రోజు బుధవారం పశ్చిమ నియోజకవర్గంలోని 48వ డివిజన్ పేరాబత్తుల రమణ ఆద్వర్యంలో ఈద్గ మహల్ వెనుక రోడ్ నందు మొబైల అన్న క్యాంటిన్ ఏర్పాటుచేశారు. యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర చేతుల మీదుగా అన్న క్యాంటిన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, రాయన రాజా, బెవర జోగేశ్వరరావు, మద్దినేని చెంచయ్య, నాగూర్, ముచ్చుపల్లి శీను, సుభాని, నిర్జీ రామారావు, ఈగల సాంబ, పేరం సత్యనారాయణ, పట్నాల రమణ, రాజగిరి అశోక్, తంగేటి శివరాం ప్రసాద్, మొవ్వ విజయశ్రీ, భాగ్యశ్రీ, ధనాంజలి, నూర్ తదితరులు పాల్గొన్నారు.

తలశిల స్వర్ణకుమారికి నివాళి

ప్రజాశక్తి-నందిగామ : విజయవాడలోని గొల్లపూడిలో ఎమ్మెల్సీ తలశిల రఘురాం సతీమణి తలశిల స్వర్ణ కుమారి సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లు పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రఘురాం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, విడుదల రజిని, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆర్‌జెడి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను పాఠశాలల ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్‌జెడి)బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. టాయిలెట్స్ దుర్వాసన రావడాన్ని గమనించి ప్రధానోపాధ్యాయురాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్క్ బుక్ సరిగా చేయించని, నోట్ బుక్కులను సరిగా రాయించని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను మందలించారు. మరొకసారి ఇలాంటివి పునరావతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతప్తిని వ్యక్తం చేశారు. ఎక్కువమంది పిల్లలు ఇంటి వద్ద నుండి భోజనం తెచ్చుకోవడాన్ని గమనించిన అర్జేడి మధ్యాహ్న భోజనం ఎక్కువమంది తినేటట్లు చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు . తదనంతరం అదే ఆవరణలోని జిల్లా పరిషత్తు హైస్కూల్ ను సందర్శించి బైజూస్ టాబ్ లు వినియోగం ఎక్కువమంది పిల్లలు ఎక్కువ సమయం గడిపేటట్లుగా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆదూరి వెంకటరత్నం సి ఆర్ పి గోపి తదిత రులు పాల్గొన్నారు.

18న దుర్గగుడిలో ప్రత్యేక పూజలు

- రాత్రి శ్రీ గంగా పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి వారి దివ్య లీలా కళ్యాణోత్సవం
- 19వ తేదీ సాయంత్రం 4 గంటలకు రథోత్సవం
- ఇఓ భ్రమరాంబ వెల్లడి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ శనివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ మల్లేశ్వర స్వామి వారి బాలాలయం నందు త్రికాల అభిషేకములు మరియు కళ్యాణోత్సవం, 19న రథోత్సవం, 20న అవభృతోత్సవము తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా 18న ఉదయం నుండి సాయంత్రం వరకూ శ్రీ మల్లేశ్వరస్వామి వారికి త్రికాల అభిషేకాలు, రాత్రి 9.30 నుండి 11.30 వరకు మృత్తికా లింగాభిషేకములు అనంతరం రాత్రి గం. 12.00 లకు శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దివ్య లీలా కళ్యాణోత్సవం వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వామి వారి కళ్యాణం ఉభయ రుసుము రూ. 1,116లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వారికి ప్రసాదంగా శేషవస్త్రం, రవిక, లడ్డు దేవస్థానం వారు ఇస్తారని చెప్పారు. అలాగే 19వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు రథోత్సవం జరుగుతుందని, 20న ఉదయం 9 గంటలకు దుర్గాఘాట్ నందు అవభృతోత్సవం నిర్వహిం చనున్నట్లు తెలిపారు. రథోత్సవం పురస్కరించుకుని 19వ తేదీ సాయంత్రం 3.30 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామిని మేళ తాళాలతో ఊరేగింపుగా బయలుదేరి కనకదుర్గానగర్ (రుద్రహోమం యాగశాల) స్వామి ఆలయం (పాత శివాలయం), కెనాల్ రోడ్డు మీదుగా రథం సెంటర్‌కు చేరుకునే విధంగా రథోత్సవ ఊరేగింపు నిర్వహణ ఉంటుందన్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారి ఆలయ పున: నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా పైన తెల్పిన కార్యక్రమాలన్నియూ శ్రీ మల్లేశ్వరస్వామి వారి బాలాలయము నందు శాస్త్రానుసారం నిర్వహించ బడునని ఇఓ భ్రమరాంబ తెలిపారు.

కంచికచర్లలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్లలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. స్థానిక చెవిటికల్లు రోడ్డు సెంటర్ నుండి జాతీయ రహదారి పక్కన వ్యాపారులు, ఇంటింటికీ నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజలను చైతన్యం చేశారు. కరపత్రాలు పంపిణీ చేశారు.మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, నాయకులు గుర్రం రామకష్ణ, వెంకట్రావు, మాజీ ఎంపిపి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-చందర్లపాడు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో రాష్ట్రస్థాయి అండర్-14 విభాగం త్రోబాల్ పోటీలలో కొండపేటకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిబ కనపర్చారు. నర్రా ఇందు (6వ తరగతి), మేడేపల్లి స్ఫూర్తి (6వ తరగతి), చావాల శ్రీలక్ష్మి (7వ తరగతి), కోట విజయ్ కుమార్ (7వ తరగతి)లు ప్రతిభ చాటారన్నారు. అయితే వీరిలో నర్రా ఇందు అనే విద్యార్థిని అత్యంత నైపుణ్యం కనబరిచి జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు.సీతారాం తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ సనకా రామారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చావల రవిబాబు, గ్రామ పెద్దలు కందుల.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభంతో పొంచిన ప్రమాదం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రం, సిపిఎం ఆఫీస్ ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభంతో ప్రమాదం పొంచి ఉన్నదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ స్థభం పునాది వద్ద తుప్పు పట్టిపోయి విరిగిపోవటానికి సిద్ధంగా ఉంది. ఇదే విషయమై స్థానిక ప్రజలు అనేకసార్లు విద్యుత్తు అధికారులకు తెలియజేసినప్పటికీ స్పందన లేదు. ఈ ప్రాంతంలో ఒక ప్రైవేటు పాఠశాల మరియు మైలవరం విస్సన్నపేట ఆర్ అండ్ బి రహదారిపై రాకపోకలు కొనసాగుతూ నిత్యం రద్దీగా ఉంటుంది. తుప్పు పట్టి పోవటం వలన స్థంభం వలన ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కనుక విద్యుత్తు అధికారులు స్పందించి వెంటనే ఆ స్తంభం స్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు తీగలను పైకి కట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అభ్యుదయవాదులంతా ఏకం కావాలి

ప్రజాశక్తి-విజయవాడ : ప్రగతిశీల అభ్యుదయ భావజాలం ఉన్న అందరిని కలుపుకుని సమాజ ప్రగతి కోసం ముందుకు సాగాలని అయిప్సో జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కే. యాదవరెడ్డి పేర్కొన్నారు. వచ్చే నెల 3,4,5 లలో పంజాబ్ రాష్ట్రం చండీఘర్ లో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ మహాసభలు జరుగనున్నాయని అయన పేర్కొన్నారు. శాంతి సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం మహంకాళి సుబ్బారావు అధ్యక్షతన బుధవారం స్థానిక దాసరి భవనంలో జరిగింది.ముఖ్య వక్తగా హాజరైన యాదవరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, బాలికలు,మహిళల రక్షణ , అణుయుద్ధాల నుండి ప్రపంచ శాంతి కోరుతూ ముందుకు సాగే ఐక్య పోరాటంలో మేధావులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొని ముందుకు సాగాలని కోరారు.అయిప్సో జాతీయ కార్యదర్శి డి. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత ఏపి లో శాంతి సంఘం కార్యక్రమాలు కొంత తగ్గాయని, సంఘాన్ని మరింతగా పటిష్ట పర్చుకుని ముందుకు సాగాలని కోరారు. సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, అక్కినేని వనజ మాట్లాడుతూ లౌకిక రాజ్యాంగ లక్ష్యాలు పరిరక్షణ కోసం అందరూ కలిసి కట్టుగా కషి చేయాలని కోరారు.కేంద్రంలోని బిజెపి-మోడీ పాలనలో దేశంలోని సంపద మొత్తాన్ని కార్పొరేట్ వర్గాలకు తాకట్టు పెడుతూ, దేశాన్ని దివాళా తీయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను మంటగలుపుతున్నారని అన్నారు. ఇటువంటి తరుణంలో లౌకిక శక్తులు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెలలో శాంతి సంఘం రాష్ట్ర మహాసభలు నిర్వహించాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కె సుబ్బరాజు మరణం శాంతి ఉద్యమానికి తీరని లోటని అన్నారు. మహంకాళి సుబ్బారావు, సతీష్, రఫీ లను రాష్ట్ర కన్వీనర్‌లు గా ఈసందర్భంగా నియమించారు.శాంతి సంఘం, ప్రజా సంఘాల నాయకులు అక్కినేని చంద్రరావు, మోతుకూరి అరుణకుమార్, పరుచూరి అజయ్, అబ్రహాం లింకన్, మహబూబ్ అజాం, జాన్సన్ బాబు, ఎమ్ సాయి కుమార్, బి వెంకట్రావు, సిహెచ్. రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వై వెంకటేశ్వరరావు

రాష్ట్రంలో గంజాయిని అరికట్టాలి : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

తాడేపల్లిలో సిఎం ఇంటికి కూతవేటు దూరంలో ఇటీవల జరిగిన ఎస్తేర్ రాణి హత్యను ఖండిస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని బుధవారం మాజీమంత్రి కొల్లు

కొవ్వొత్తులర్యాలీలో పాల్గొన్న కొల్లు రవీంద్ర తదితరులు

రవీంద్ర ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసానికి దగ్గరలో మైనర్ బాలికను కిరాతకంగా హత్య చేస్తే ఈ కసాయి ముఖ్యమంత్రి ఏమి చర్యలు చేపట్టారో చెప్పాలని కోరారు. రాష్ట్రంలో మహిళలకు అసలు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు ఇలియాస్ పాషా, సెక్రటరీ పిప్పళ్ల వెంకట కాంతారావు, కార్పొరేటర్, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు దేవరపల్లి అనిత, మహిళ పట్టణ అధ్యక్షురాలు వసంత కుమారి, క్లస్టర్ ఇంఛార్జి రాష్ట్ర సాధికార అధ్యక్షుడు అక్కుమహంతి రాజా, డివిజన్ నాయకులు కొడాలి అంజయ్య, బొందిలి నాగమ్మ, లలిత్ రాజు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : వర్ల

ప్రజాశక్తి -మొవ్వ

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలవాలంటే చంద్రబాబు నాయుడు పాలనతోనే సాధ్యమవుతుందని

మాట్లాడుతున్న వర్ల కుమార్‌రాజా

పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. బుధవారం మొవ్వ మండలం కూచిపూడిలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా ప్రజలతో ముఖాముఖి నిర్వహించి గత టిడిపి ప్రభుత్వ పాలన ,ప్రస్తుత అధికార పార్టీ పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తూర్పారబట్టారు. టిడిపి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర,కూచిపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరంకి తులసీదాసు, కాట్రగడ్డ శ్రీను, తాతా సత్యనారాయణ, రాజులపాటి మస్తాన్, యద్దనపూడి రాజశేఖర్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పెదపూడి ఆనంద్,బోగాది నాగేశ్వరరావు, గోపిశెట్టి రంగారావు, కోనేరు అజయ్, బొల్లా రాంబాబు, అయ్యంకి జయరాజు, వేమూరి రజినీకాంత్, మురారి శివయ్య, పసుమర్తి భాస్కరశర్మ పాల్గొన్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం

ప్రజాశక్తి-ఘంటసాల

టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు అవనిగడ్డ నియోజకవర్గం ఇంచార్జ్ మండలి బుద్ధ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు ఆదేశాలతో ఘంటసాల మండలం పూషడం గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గుత్తికొండ ప్రసాద్, యూనిట్ ఇంచార్జ్ పరిసె చలపతిరావు, బూత్ కమిటీ కన్వీనర్ ఆకుల అబ్బన్న, అవనిగడ్డ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుల దిరిశం వెంకట్రావు, మండల ఎస్సీ సెల్ నాయకులు పెనుమాక శ్రీనివాసరావు, గ్రామ పార్టీ నాయకులు తుమ్మల నందీశ్వరరావు, గల్లా పాములు, గల్లా నాగు, ఆకుల అంజయ్య, బీమా వీర్లంకయ్య పాల్గొన్నారు.

దేవస్థానం చైర్మన్‌గా వీర వెంకటకృష్ణమూర్తి

కొండాలమ్మ ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండల పరిధిలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానానికి నూతన ధర్మకర్తల మండలిని రాష్ట్రప్రభుత్వం నియమించిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ విజయవాడ వారి ఉత్తర్వులను అనుసరించి 10 మందితో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా శేషం వీర వెంకట కృష్ణమూర్తిని ధర్మకర్తల మండలి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. ధర్మకర్తలుగా నియమితులైన పామర్తి వెంకటస్వామి, కొమ్మనబోయిన రవిశంకర్, వల్లూరు వెంకట్రావు, బాడిగ లీల సౌజన్య, నారే పాలెం వెంకట నిర్మల, దోకాల భాగ్యలక్ష్మి, యార్లగడ్డ పావని, ఎక్స్ అఫిషియో సభ్యులు రుద్రపాక శరత్ చంద్ర, శివ సంతోష్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. వీరి పదవి కాల పరిమితి రెండు సంవత్సరాల పాటు ఉంటుందని ఇఒ తెలిపారు.

నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్‌పి జాషువా

అధునాతన డ్రైవింగ్ స్కూల్ ప్రారంభం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక మాచవరం బైపాస్ రోడ్డులో జిల్లాలోనే తొలిసారిగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో విజయ డ్రైవింగ్ స్కూల్ బుధవారం ప్రారంభించారు. ఇందులో డ్రైవింగ్ శిక్షణ పరికరం సిమ్యులేటర్ ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ పి.జాషువా, జిల్లా రవాణా అధికారి సీతాపతి డ్రైవింగ్ స్కూలును సందర్శించి సిమ్యులేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన శిక్షణ లేకుండా రోడ్లపై వాహనాలను నడపడం ప్రమాదాలకు దారితీస్తోందన్నారు. కారు, భారీ వాహనాల డ్రైవింగ్లో మెళకువలు నేర్చుకొని నడిపితే రహదారి ప్రమాదాలను నియంత్రించొచ్చుననే లక్ష్యంతో డ్రైవింగ్ శిక్షణ పరికరం (సిమ్యులేటర్) అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రమాదాలు నివారించడంతో పాటు వాహనదారులు కార్లు, ఇతర వాహనాల డ్రైవింగ్ ప్రాథమిక అంశాలు, మెళకువలను తెలుసుకోవాలనే ఉద్దేశంతో మచిలీపట్నంలో విజయ డ్రైవింగ్ స్కూలులో తొలిసారిగా సిమ్యులేటర్ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. శిక్షణ పొందే వారికి తెలిసేలా సూచిక బోర్డులు, రహదారులు సైతం డ్రైవింగ్ స్కూల్లో ఏర్పాటుచేశారన్నారు. డ్రైవింగ్ మెళకువలు, సీటు బెల్టు పెట్టుకోవడం, గేర్లు మార్చడం, మార్జిన్ చూసుకోవడం వర్చువల్గా నేర్పిస్తారన్నారు. రెండు వారాల పాటు సిమ్యులేటర్‌పై డ్రైవింగ్ శిక్షణ ఇస్తారన్నారు. మూడు రోజులపాటు డ్రైవింగ్ స్కూలులో ఏర్పాటు చేసిన రహదారులు, అనంతరం ప్రధాన రహదారులపై శిక్షణ ఇస్తారని వివరించారు. రవాణాశాఖ అధికారులు డ్రైవింగ్ పరీక్ష పెట్టి మంజూరు చేసే లెర్నింగ్, డ్రైవింగ్ లైసెన్సులను తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఆచార్య పన్యారంకు 11 జాతీయ అవార్డులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

మచిలీపట్టణానికి చెందిన ప్రముఖ కవి, సాహితీవేత్త, పంచ శతాధిక అవార్డుల గ్రహీత ఆచార్య పన్యారం సాంబశివరావుకు మరో 11 జాతీయ అవార్డులు వచ్చాయి. జాతీయస్థాయిలో మిజోరం, నాగాలాండ్ రాష్ట్రాల నుంచి వచ్చిన అవార్డులతో మొత్తం ఇప్పటివరకూ ఆయన 558 అవార్డులు సాధించారు. జాతీయస్థాయిలో ఆచార్య పన్యారం వివిధ పత్రికల్లో కవితా రచనలకు, మిజోరం లిటరరీ ట్రస్ట్ ద్వారా ఆరు, నాగాలాండ్ సంస్కృతి ట్రస్ట్ ద్వారా ఐదు మొత్తం 11 ప్రతిభా అవార్డులతో జ్ఞాపికలను అందుకున్నారు.

సర్టిఫికెట్లు, జ్ఞాపికలతో పన్యారం సాంబశివరావు

కూచిపూడి కళాకారుడు వసంత్‌కిరణ్‌కు యువపురస్కారం

ప్రజాశక్తి - మొవ్వ

ప్రముఖ కూచిపూడి నర్తకుడు వసంత్ కిరణ్ రాయసం ప్రతిష్టాత్మక బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అందుకున్నారు. బుధవారం న్యూఢిల్లీలో సంగీత నాటక అకాడమీ ఆడిటోరియంలో

అవార్డును అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

జరిగిన కార్యక్రమంలో బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,సంగీత నాటక అకాడమీ చైర్మన్ సంధ్యా పురెచి, అకాడమీ కార్యదర్శి అనీష్‌ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ పురస్కారానికి గాను దుశ్శాలువా, జ్ఞాపిక, రూ.25వేల నగదును అవార్డు గ్రహీతలకు అందించారు. వసంత కిరణ్ కూచిపూడికి చెందిన శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళాపీఠం విద్యార్థి. దాదాపు ప్రతి సంవత్సరం సంగీత నాటక అకాడమీ నుండి పురస్కారాలని కూచిపూడి కళాకారులు, కళాపీఠం విద్యార్థులు కూచిపూడి గ్రామం నుండి అందుకున్నారు. ఈ విషయంగా కళాపీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, కళాపీఠం సిబ్బంది హర్షాతిరేకాలను వ్యక్తంచేశారు.

దేవాలయానికి కుర్చీలు వితరణ

ప్రజాశక్తి-మొవ్వ

మొవ్వ మండలం కూచిపూడిలోని శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి

కుర్చీలను బహూకరిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

కూచిపూడి నాట్య కళా పీఠం విద్యార్థులు, అధ్యాపకులు కలసి బుధవారం 100 ఫైబర్ కుర్చీలను అందజేశారు. రూ.27 వేలు విలువైన 100 కుర్చీలను కళాపీఠం అధ్యాపకులు, విద్యార్థులు సంయుక్తంగా చేసిన వితరణను దేవాలయ పాలకమండలి స్వీకరించి అభినందించింది. నాట్య కళా పీఠం తరఫున ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి, బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్ (సంగీతం) డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని, గ్రంథాలయ పాలకులు వైవి ఫణి కుమార్.పాల్గొని కుర్చీలను దేవాలయ పాలకమండలి కమిటీ అధ్యక్షులు కావూరి భానుమూర్తి, కార్యదర్శి భాగవతుల బాలకృష్ణ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి భాగవతల శరత్ చంద్రలకు అందజేశారు.

ఏలూరు కాల్వలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్ జంక్షన్)

బాపులపాడు మండలం ఎ.సీతారాంపురం ఏలూరు కాల్వ స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి గల్లంతైన యువకుడు మృతదేహం బుధవారం లభ్యమైంది. ఎన్‌డిఆర్ఎఫ్ బృందం రంగంలోకి దిగి మృతదేహాన్ని బయటకు తీశారు. వీరవల్లి ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎన్డీఆర్ ఎఫ్ బందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. వీరవల్లి పోలీసులు స్థానికుల సమాచారంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతుడు ఏలూరు జిల్లా లక్కవరం మండలం దేవులపల్లి గ్రామానికి చెందిన తూరపాటి నాగరాజు (18)గా గుర్తించారు. ఉద్యోగవేటలో తిరుగుతూ ఇతను జాతకాలు చెబుతుండేవారని స్థానికులు తెలిపారు.

డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పటల్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: ఎం.జి.రోడ్డులో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటుచేసిన డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పటల్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడుదల రజని బుధవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం మంత్రి రజని మాట్లాడుతూ విజయవాడ నగరంలో అగర్వాల్స్ ఐ ఆసుపత్రి ప్రారంభించి ఎంతో మందికి కంటి వైద్య సేవలను అందించడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పేద ప్రజలందరికీ వైద్య సేవలను అందించేందుకు ప్రణాళికలతో ముందుకు వెళుతుందన్నారు. ఆసుపత్రి చైర్మన్ ప్రొఫెసర్ అమర్ అగర్వాల్ మాట్లాడుతూ రానున్న మూడేళ్లలో 30 ఆసుపత్రులు ప్రారంభించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలోనూ ముఖ్యంగా బీమవరం, కాకినాడ, మచిలీపట్నం, గాజువాక వంటి ప్రదాన పట్టణాలల్లోనూ కూడా తమ ఆసుపత్రి సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పటల్ రీజనల్ హెడ్ డాక్టర్ కాండ్రు కళ్యాణ చక్రవరితో పాటు పలువురు వైద్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

అంజుమన్-ఇ-ఇస్లామియా ఉపాధ్యక్షునిగా అహ్మద్

ప్రజాశక్తి-వన్‌టౌన్: అంజుమన్ -ఇ -ఇస్లామియా విజయవాడ ఎన్టీఆర్ జిల్లాకు ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ సల్మాన్ అహ్మద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మాజీ స్టేట్ వక్ఫ్ బోర్డు ఛీప్ ఎగ్జిక్యూటీ అధికారి సయ్యద్ షబ్బార్ బాషా, అంజుమన్ -ఇ -ఇస్లామియా అధ్యక్షులు షేక్ ఖాజా మొహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి షేక్ నాగూర్ చేతుల మీదుగా నియామకం పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమములో మీర్జా ముజాఫర్ బేగ్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

క్లోక్ రూమ్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్ నందలి దర్శనం చేసుకునే యాత్రికుల కోసం ఏర్పాటుచేసిన క్లోక్ రూమ్, సెల్ ఫోన్ కౌంటర్ మరియు పాదరక్షలు భద్రపరచు కౌంటర్లను దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కౌంటర్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎటువంటి ఫిర్యాదులు లేకుండా యాత్రికులతో జాగ్రత్తగానడుచుకోవాలని సూచించారు.

నిత్యాన్నదానానికి విరాళం

దుర్గమ్మ దేవాలయంలో జరిగే నిత్య అన్నదానము పథకానికి విద్యాధరపురం, గుప్తా సెంటర్, విజయవాడకు చెందిన ప్ర

శ్రీనివాసరావు మరియు కుటుంబ సభ్యులు రూ.1,00,116 అనుముకొండ దినేష్ పేరున అన్నదానం జరుగుటకు గానూ బుధవారం ఆలయ అధికారులను కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. దాత కుటుంబానికి ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

తుమ్మలపల్లి కళాక్షేత్రం పేరు మార్పు తగదు

సాహితీ, కళా సంస్థలు, సామాజిక ఉద్యమకారుల నిరసన

నిరసన తెలుపుతున్న వివిధ సాహితీ సంస్థలు...

ప్రజాశక్తి-విజయవాడ

తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం పేరు మార్పు తగదని, యధావిధిగా కొనసాగించాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. కళాక్షేత్రం పేరు మార్పును వ్యతిరేకిస్తూ ఎపి ప్రజానాట్యమండలి, జన సాహితీ, జాషువా సాంస్కృతిక వేదిక, జన చైతన్య వేదిక, రంగం సాంస్కృతిక సంస్థతో పాటు సామాజిక ఉద్యమకారులు బుధవారం కళాక్షేత్రం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎపి ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్ అధ్యక్షత వహించగా ప్రముఖ సామాజిక ఉద్యమకారులు టి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్థల దానం చేసిన తుమ్మలపల్లి వారి పేరును లేకుండా చేయడం, అలాగే ప్రముఖ వాగ్గేయకారులు క్షేత్రయ్య పేరును లేకుండా చేయడం దారుణమన్నారు. ఎంతో ప్రాచూర్యం, ప్రాధాన్యత కలిగిన తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం పేరును కళాక్షేత్రంగా మార్చడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని తప్పును సరిదిద్దుకుని యధావిధిగా ఇరువురి పేర్లతో కళాక్షేత్రం పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ కళాకారులకు, సాహిత్య సంస్థలకు అందుబాటులో లేని విధంగా కళాక్షేత్రం అద్దె ఉండటం వల్ల కళా ప్రదర్శనలకు నోచుకోవడం లేదన్నారు. ఆనాడు తుమ్మలపల్లి వారు కళా ప్రదర్శనల కోసం అధిక ప్రాధాన్యత ఇచ్చి తక్కువ మొత్తంలో అద్దె వసూలు చేశారని, నేడు దానికి భిన్నంగా ప్రభుత్వాలు సంకుచితమైన ధోరణితో వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా చరిత్రకారులను అగౌరవపరచకుండా నాటక, సాహిత్య, సాంస్కతిక సంస్థలను ప్రోత్సహించే విధంగా విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం అందరికీ అందుబాటులో ఉండేటట్లుగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం కళాక్షేత్రం అధికారి అంబేద్కర్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. కళాక్షేత్రానికి సంపూర్ణంగా తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం పేరును పునరుద్ధరిస్తామని ఈ సందర్భంగా అంబేద్కర్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జన సాహితీ నాయకులు దివి కుమార్, రవితేజ, ఎపి ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నం పెంచలయ్య, అప్పన్న, పిచ్చయ్య, జాషువా సాంస్కృతిక వేదిక నాయకులు నారాయణ, రాజు, సుబ్బారెడ్డి, రంగం సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు రాజేష్, బొబ్బిళ్లపాటి సాయి, లంకా దుర్గారావు, నజీర్, భాస్కరరావు, సూరిబాబు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. నెం. 227/2022 మరియు ఐ.ఎ. 228/2022
ఐ.ఎ. నెం. 281/2006 ఓ.ఎస్. 734/1993.

కళ్ళపల్లి రవికుమార్ మరియు ఇతరులు - పిటీషనర్స్
మరియు
యల్. శివరామకృష్ణంరాజు మరియు ఇతరులు - రెస్పాండెంట్స్

టు,
ఆర్1. యల్. శివరామకృష్ణంరాజు, తండ్రి అప్పలరాజు (లేటు) డోర్.నెం. 28-3-7/1, సిమెంట్ కాలనీ దగ్గర, విజయవాడ.
ఆర్2. సరిపల్లి అన్నపూర్ణ భర్త ఆంజనేయరాజు, రాజావీధి, ముత్యాలంపాడు, విజయవాడ.
ఆర్9. శివాజీకేఫ్, ప్రొ॥ పూర్ణచంద్రరాజు, సత్యనారాయణపురం, విజయవాడ
ఆర్10. రెడ్డి కిళ్ళీషాప్, ప్రొ॥ శీలం వెంకటేశ్వరరెడ్డి, యస్.యన్.పురం, విజయవాడ-11.
ఆర్.11. దత్తాత్రేయ బేకరీ అండ్ ఫ్యాన్సీ స్టోర్సు, ప్రొ॥ శేషగిరిరావు, యస్.యన్.పురం, విజయవాడ-11.
ఆర్ 12. గీతాంజలీ క్లాత్‌స్టోర్స్, ప్రొ॥ శ్రీరామమూర్తి, యస్.యన్.పురం, విజయవాడ-11.
ఆర్13. సాయిబాలాజీ షాప్, ప్రొ॥ తలపశాయి, యస్.యన్.పురం, విజయవాడ-11.

పై నెంబరు ఐ.ఎ.227/22 ఇన్ ఓ.యస్. 734/1993లో 1,2,9,10, 11,12,13 ప్రతివాదులైన మీరు శ్రీకోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక, కోర్టుకు హాజరు కానందున మీ నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు ప్రజాశక్తి పేపరు ప్రకటన ద్వారా నోటిసు జారీ చేయుటకు ఆర్డరు వేసి ది. 17-02-2023కు వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజున 10.30. ని॥కు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై కోర్టు వార్కి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసియున్నది. లేని ఎడల శ్రీకోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి అనుమతితో)

విజయవాడ
వాయిదా: 17-02-2023

వై.వి.హనుమంతరావు,
న్యాయవాది
కస్తూరిబాయిపేట, విజయవాడ-10.

పేరుమార్పు ప్రకటన

కృష్ణాజిల్లా, బంటుమిల్లి మండలం, అర్తమూరు గ్రామం, డోర్ నెం.4/144 నివసిస్తున్న అద్దంకి రత్నకుమారి, W/o కాగిత శ్రీనివాసరావు అను నేను నా యొక్క వివాహ అనంతరం నా పేరును ఆధార్, రేషన్‌కార్డు మరియు బ్యాంక్ పాస్‌పుస్తకాలలో కాగిత రత్నకుమారి, W/o కాగిత శ్రీనివాసరావుగా మార్చుకోవటం జరిగింది. కావున ఈ విషయాన్ని అఫిడవిట్ ద్వారా తెలియజేస్తున్నాను.

కాగిత రత్నకుమారి,
W/o కాగిత శ్రీనివాసరావు,
అర్తమూరు గ్రామం, బంటుమిల్లి మండలం.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
గుడివాడ
ఐ.ఎ. 259/2019 ఇన్ ఓ.యస్. 522/2014

బీట్విన్:
గుళ్ళపల్లి లక్ష్మీకుమారి -పిటిషనర్
మరియు
1. గుళ్ళపల్లి శ్రీకాంత్ మరియు 8 ఇతరులు
6. గుళ్ళపల్లి ఇందిరదేవి, భర్త లక్ష్మీనారాయణ, డోర్ నెం. 4-260, ప్లాట్ నెం. 28, వసంత నగర్ కాలనీ, పోరంకి, పెనమలూరు మండలం, విజయవాడ.
7. గుళ్ళపల్లి చంద్రకాంత్, తండ్రి లక్ష్మీ నారాయణ, డోర్ నెం. 4-260, ప్లాట్ నెం. 28, వసంత నగర్ కాలనీ, పోరంకి, పెనమలూరు మండలం, విజయవాడ. -రెస్పాండెంట్స్

పై నెంబరు ఐ.ఎ.లో శ్రీకోర్టు వారు రెస్పాండెంట్ 6 మరియు 7 వార్లకు నోటిసును పేపరు ప్రకటన ద్వారా అమలు చేయుటకు శ్రీకోర్టు వారు ఉత్తర్వులను జారీ చేసి, రెస్పాండెంటు 6 మరియు 7 వార్లు హాజరగుటకు ఐ.ఎ.ని ది. 02-03-2023వ తేదికి వాయిదా వేసియున్నారు. సదరు తేదిన రెస్పాండెంటు 6 మరియు 7 వార్లు స్వయంగా గాని, వారి అడ్వకేట్ గారి ద్వారా గాని ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో పై తేదిన హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల ఐ.ఎ.ని రెస్పాండెంటు 6 మరియు 7 వార్ల పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

గుడివాడ
తేది 14-02-2023

ఎస్.వి.పాండురంగారావు
అడ్వకేటు, గుడివాడ

మొదటిపేజీ తరువాయి

మల్లె, మామిడి రైతులను ఆదుకోవాలి

డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.ఆంజనేయులు, రావుల సుబ్బారావు, సుధాకర్, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, వజ్రాల వెంకటరెడ్డి, గుంటుపల్లి వీరభద్రం, చెరుకు వీరారెడ్డి, వెంకటరెడ్డి, ఆళ్ల అమ్మిరెడ్డి, పానెం ఆనందరావు, డి.రాముడు, జెట్టి వెంకటేశ్వరరావు, జి.వీరభద్రం, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో మామిడి తోటలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

ఉపాధి కోర్సులకు ప్రాధాన్యత ఇవ్వాలి

కోసం రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో మైక్రోసాఫ్ట్ వంటి అగ్రసేణి సంస్థలతో నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను శ్రీకారం చుడుతోందన్నారు. రెండు లక్షల సర్టిఫికేషన్ ప్రోగ్రాములు నిర్వహిస్తున్నప్పటికి అవగాహనా లోపంతో చాలా మంది అవకాశాలు కోల్పోతున్నారన్నారు. మచిలీపట్నం తహశీల్దార్ సునీల్ కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మాణం జరిపి యూనివర్సిటీలో హాస్టల్స్ నిర్మిస్తే విద్యార్థుల సమస్యలు తీరతాయన్నారు. సోషల్ వెల్ఫేర్ డి. డి సరస్వతి మాట్లాడుతూ మచిలీపట్నంలోని నాలుగు వసతి గృహాల్లో 386 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వసతి కల్పించామన్నారు. డిఎస్‌పి మాసూమ్ బాషా మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని కోరారు.

ఎంసిఎ విద్యార్థులను ఢీకొన్న టిప్పర్

రహదారి విస్తరణ పనులు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.సుకేష్ డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తక్షణమే ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవరును అరెస్టు చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ సభ్యులు రాజు, సమేలు, గోపి, కీర్తి, కవిత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో విద్యార్థి గణేష్ మృతికి కృష్ణా యూనివర్సిటీ ఉపకులపతి కె.రామ్మోహనరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఎస్‌ఎఫ్‌ఐ నేతలపై పోలీసుల దాడి దుర్మార్గం

సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలుచోట్ల నిరసనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

కృష్ణా విశ్వవిద్యాలయంలో ఎస్‌ఎఫ్‌ఐ నేతలపై పోలీసుల దాడిని ఖండిస్తూ బుధవారంనాడు జిల్లాలో పలుచోట్ల సిపిఎం, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో

నిరసన కార్యక్రమాలు జరిగాయి. విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యుత్ షాక్‌కు గురైన ఇద్దరు విద్యార్థునులకు న్యాయం చేయాలని కోరిన ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర నాయకులు పవన్ కుమార్‌పై పోలీసులు దాడిచేసి ఒంటిపై బట్టలు తొలగించడాన్ని ఖండిస్తూ నిరసనలు కొనసాగాయి. **ఉయ్యూరు:** ఎస్‌ఎఫ్‌ఐ నాయకులపై పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డులో నిరసన తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.రాజేష్. ఎస్.గంగాధర్, బి.కీర్తి, ఎన్.నాగమణి, సుబ్బారావు, పడాల లక్ష్మణరావు, సూర్యనారాయణ,బాజీబాబు, ఏసుపాదం, ప్రశాంతి,గోపాల్ పాల్గొన్నారు. **గన్నవరం :** ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.పవన్‌కుమార్‌పై పోలీసుల దౌర్జన్యాన్ని సిపిఎం, డివైఎఫ్‌ఐ నేతలు తీవ్రంగా ఖండించారు. పవన్ కుమార్‌పై దాడిని ఖండిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఎన్టీఆర్ బొమ్మ వద్ద నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడారు. సిపిఎం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, కళ్ళం రాంబాబు, సూరగాని సాంబశివరావు, బెజవాడ తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** పవన్ కుమార్‌పై కృష్ణా యూనివర్శిటీలో అమానుషంగా ప్రవర్తించిన ఎస్ఐ, కానిస్టేబుల్‌లను సస్పెండ్ చేయాలని కోరుతూ సిపిఎం, ఎపి కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం అంగలూరు వెలగచెట్టు సెంటర్‌లో నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడారు. కౌలు రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు మామిడి బాబూరావు, గ్రామ కార్యదర్శి చిలుముల కృష్ణ, సభ్యులు మామిడి నాగబాబు, చిలుముల వెంకటరత్నం, జువ్వనపూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి :** సిపిఎం బంటుమిల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పవన్ కుమార్‌పై పోలీసులు దౌర్జన్యానికి నిరసనగా అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలిపారు. సిపిఎం బంటుమిల్లి మండల కార్యదర్శి మాజేటి శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు లంకదాసుల అజయ్ ఘోస్, బొడ్డు నాగరాజు, శ్యామలరావు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు ఎం.రిషిక, వంగల రాజు తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు : పోలీసుల దాడిలో సొమ్మసిల్లి పడిపోయిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పవన్‌ని ఆస్పత్రికి తరలించేందుకు అంబులెన్స్‌ను రాకుండా అడ్డుకోవడం తగదని సీపీఎం కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్ ఖండించారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులపై పోలీసుల దాడికి నిరసనగా కంకిపాడులో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు.జి.కుమారి, జె.రవి, వి.జాన్ మోజెస్, పార్టీ నాయకులు సిహెచ్ వెంకటరెడ్డియ్య, జీవీ శాస్త్రి, వి.నాగేశ్వరావు, నాగేశ్వరావు, సాంబశివరావు, హాఫిజ్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రజని, ప్రజాసంఘం నాయకులు పఠాన్ మహ్మద్ ఖాన్, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక నెహ్రూ చౌక సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ శివ, ఆర్.కొండ, పి.రజిని, బి.అరుణ, పి.వీరమ్మ, ఎండి షౌకతున్నీసా, హఫీజ్, ఎల్.సురేంద్ర, కె.వెంకటేశ్వరరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** ఎస్‌ఎఫ్‌ఐ నాయకులపై పోలీసుల దాడిని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.శివనాగేంద్రం, నాయకులు కొల్లి వెంకట్రామయ్య తీవ్రంగా ఖండించారు. డిమాండ్ల సాధన కోసం యూనివర్శిటీ విసితో మాట్లాడటానికి వెళ్లిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులపై పోలీసుల దాడి ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమన్నారు.

చెన్నకేశవస్వామికి వెండి వస్తువుల బహూకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని కవుతరం గ్రామంలోని చెన్నకేశవ స్వామి దేవస్థానానికి రూ.లక్ష విలువ గల వెండి వస్తువులను

బహూకరించిన వెండి వస్తువులు ఇవే...

బుధవారం ఆ గ్రామ పిఎసిఎస్ అధ్యక్షులు వడ్లమూడి నాగమోహన్ దంపతులు బహూకరించారు. ఈ సందర్భంగా చెన్నకేశవ స్వామి దేవస్థానం వద్ద చండీ హోమాన్ని దంపతులు నిర్వహించారు. అనంతరం వెండి కళ్ళు, జాధ్యాల, వడ్డాణం, వెండి మొలతాడులను దేవస్థానం చైర్మన్ ఆరేపల్లి శ్రీనివాస్‌కు అందజేశారు ఈ కార్యక్రమంలో కొండాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ తాళ్లూరి మాధవ, బాడిగ సౌజన్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి-నాగాయలంక

అందరూ సమన్వయంతో పనిచేయటం ద్వారా తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కృషిచేయాలని రాష్ట్ర సాహితీ అకాడమీ చైర్‌పర్సన్, వైసిపి అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు కోరారు. నాగాయలంకలో గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు శిక్షణా సమావేశంలో వారు మాట్లాడారు. మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ చిన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దివి ఎఎంసి చైర్మన్ వీర వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పిఎసిఎస్ ఛైర్‌పర్సన్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్సులుగా సినిమా థియేటర్లు

ప్రజాశక్తి-నాగాయలంక

నాగాయలంక మండలంలో ప్రజలకు దశాబ్దాల కాలంగా సినీ వినోదం అందించిన ఐదు థియేటర్లు కాలగమనంలో కనుమరుగు అయ్యాయి. ప్రస్తుతం ఉన్న ఒకే ఒక్క సినిమా థియేటర్ శాంతి హాల్ కూడా బుధవారంతో కాల గర్భంలో కలిసి పోయింది. గత మూడు రోజులుగా జరుగుతున్న కూల్చే పనులు బుధవారంతో పూర్తయ్యాయి. గతంలో నాగాయలంకలో మూడు థియేటర్లలో ప్రేక్షకులకు వినోదం అందేది. తొలుత స్వప్న, ఆ తర్వాత వెంకట్రామా థియేటర్లు కనుమరుగై షాపింగ్ కాంప్లెక్స్‌లు వచ్చాయి. ఇక చివరిగా మిగిలిన మొదటి నిర్మాణం శాంతి థియేటర్ భవనం బుధవారంతో కనుమరుగు అయిపోయింది. అంతకుముందున్న తొలినాళ్ళ టూరింగ్ టాకీస్ రాజకళామందిరం, గాయత్రి టాకీస్ అవసాన దశలో కొద్దిపాటి ఆధునిక (అప్పటికి) శాంతి థియేటర్‌గా మారింది.

చిన్న కారు స్టాండ్‌కు స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ

చల్లపల్లిలోని చిన్నకారుల స్టాండ్ వద్ద సచివాలయం నిర్మాణం చేస్తున్నందున చిన్నకారుల స్టాండ్ కు మరో ప్రాంతంలో స్థలం కేటాయించాలని కోరుతూ చల్లపల్లి కార్ స్టాండ్ యూనియన్ సభ్యులు అవనిగడ్డ లోని వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. దీనితో ఎమ్మెల్యే స్పందించి వెంటనే చల్లపల్లి తహశీల్దార్‌కు ఫోన్ చేసి స్థలాన్ని కేటాయించాలని కోరినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

దుకాణాల అద్దెపై దుమారం

వాడీవేడిగా చల్లపల్లి మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. బుధవారం మధ్యాహ్నం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోట విజయ రాధిక అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా లక్ష్మీపురం ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్ చల్లపల్లిలోని మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ ఎజెండాలోనైనా కాంప్లెక్స్ అంశం పెట్టి తదుపరి పరిణామాలు సభ్యులకు వివరించాల్సిన బాధ్యత లేదా? అని ప్రశ్నించారు. దీనిపై ఎంపీడీఓ కేవీ సుబ్బారావు స్పందిస్తూ ఈ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలు అద్దెకు తీసుకుని వ్యాపారాలు చేస్తున్న వారు గతంలో కనీసం అగ్రిమెంట్ కూడా చేసుకోలేదని కార్యాలయ రికార్డుల ద్వారా తెలుసుకున్నట్లు తెలిపారు. 2016లో కేవలం

మాట్లాడుతున్న ఎంపిడిఒ సుబ్బారావు, ఎంపిపి విజయరాధిక

వ్యవహారం చర్చకు తెచ్చారు. ఇటీవల అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి కాంప్లెక్స్ అద్దెల వ్యవహారంపై చర్చించిన ఎంపీపీ, ఎంపీడీఓ తదుపరి జరిగిన రెండు సర్వసభ్య సమావేశాల్లో ఈ అంశాన్ని ఎజెండాలో ఎందుకు పొందు పర్చలేదని ప్రశ్నించారు. షాపుల వారికి నోటీసులు ఇచ్చే ముందు పాలకవర్గానికి సమాచారం ఇవ్వాల్సిన ఆవశ్యకత లేదా? అని ప్రశ్నించారు. ఈసారి కార్యాలయ నోట్ ఫైల్ రూపంలో మూడేళ్ళ కాల పరిమితి పెంచినట్లు రికార్డుల్లో ఉందన్నారు. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల ప్రకారం షాపులు నెల రోజుల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చినట్లు ఎంపీడీఓ తెలిపారు. సమావేశంలో మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు సమస్యలు ప్రస్తావించి పరిష్కారం కోరారు. ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ఆకతాయిల బెడద

ప్రజాశక్తి నాగాయలంక

కొందరు ఆకతాయిలు చేస్తున్న వేధింపులతో నాగాయలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలు భయపడిపోతున్నారు. మండలంలోని పెదపాలెం, మెరకపాలెం ప్రాంతాలకు చెందిన ఆకతాయి యువకులు కొందరు తరచూ హైస్కూల్‌లో ట్యూషన్ వదిలే సమయానికి వచ్చి ఆడపిల్లలను వేధిస్తున్నారు. వీరి వేధింపులు నానాటికీ ఎక్కువవుతుండటంతో బాలికలు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు ప్రత్యేకంగా నిఘా పెట్టి ఆకతాయిల ఆటలు కట్టించాలని స్థానికులు కోరుతున్నారు.

నగరపాలక సంస్థ అత్యవసర సమావేశం వాయిదా

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఇంఛార్జి మేయర్ తంటిపూడి కవిత అధ్యక్షత బుధవారం నిర్వహించాల్సిన మచిలీపట్నం నగర పాలక సంస్థ అత్యవసర సమావేశం వాయిదా పడింది. మాజీ కౌన్సిలర్ షాహెదా బేగం అకాల మరణానికి కౌన్సిల్ సభ్యులు సంతాప తెలిపారు. మచిలీపట్నం పురపాలక సంఘంలో 1994-2005 కాలంలో షాహెదా బేగం రెండు పర్యాయాలు కౌన్సిలరుగా పనిచేశారు. పార్టీ పరంగా కార్యకర్త నుండి పట్టణ మహిళా అధ్యక్షురాలు, జిల్లా వక్ఫ్ బోర్డు రాష్ట్రస్థాయి మహిళా సభ్యురాలిగా 2018 మార్చి నుండి 2022 ఫిబ్రవరి వరకు ఉన్నత పదవులు అలంకరించారు. జనవరి 21వ తేదీన అకాల మరణం చెందారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ కౌన్సిల్ సభ్యులు షాహేదా బేగం ఆత్మశాంతి కోసం రెండు నిముషాలు మౌనం పాటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశం సంతాప తీర్మానంతో వాయిదా వేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కార్పరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

బిఎన్ఆర్ జ్యూయలరీ ప్రారంభం

సందడి చేసిన మంత్రి ఆర్‌కె రోజా, సినీ నటి అనుపమ పరమేశ్వరన్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: స్వర్ణ, వజ్రాభరణాల్లో అగ్రగామిగా ఉన్న బిఎన్ఆర్ జ్యూయలరీ షోరూమ్‌ను బుధవారం ఎం.జి.రోడ్డులోని సినీనటి అనుపమ పరమేశ్వరన్, రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ జ్యూయలరీ బ్రాండ్‌లో అగ్రగామిగా ఉన్న బిఎన్ఆర్ షోరూమ్‌లో ఎక్కడా లేని విధంగా వివిధ రకాలైన డిజైన్ల ఆభరణాలు ఎన్నో ఉన్నాయన్నారు. డైమండ్స్, విక్టోరియా జ్యూయలరీ అలాగే మహిళల అభిరుచికి అనుగుణంగా వివిధ రకాలైన ఆభరణాలు ఉన్నాయని తెలిపారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సినీ నటి అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ జ్యూయలరీ అంటే తనకు చాలా ఇష్టమని, ముఖ్యంగా ప్రతిఒక్కరూ ఆభరణాలను ఇష్టపడతారని తెలిపారు. బిఎన్ఆర్ జ్యూయలరీకి దేశంలోనే ఆభరణాల విక్రయాలలో మంచి పేరు ఉందని, అటువంటి పెద్ద షోరూమ్ విజయవాడలో తాను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ నచ్చే, మెచ్చే విధంగా ఆభరణాలు ఉన్నాయని తెలిపారు. బిఎన్ఆర్ షోరూమ్ చైర్మన్ నాగిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ స్వర్ణ, వజ్రాభరణాలను అతి తక్కువ ధరకే అందించేందుకు బిఎన్ఆర్ జ్యూయలరీ షోరూమ్‌ను విజయవాడలో ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలకు కావాల్సిన విధంగా అన్ని రకాలైన డిజైన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మేరుగ నాగార్జున, జోగి రమేష్, విడదల రజని పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే...

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురం పరిధిలో ఈ నెల 16వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్, హైవే రోడ్ వెంకటేశ్వర ఫౌండ్రి నుండి స్వాతి థియేటర్ వరకు, ఆశ్రమం రోడ్, బేతపూడి అరుణకుమారి రోడ్, బాజీ బాబా మందిరం రోడ్, సభాపతి రోడ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

18న శివరాత్రి సంబరాలు

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 18న జరిగే శివరాత్రి సంబరాలను విజయవంతం చేయాలని శివరాత్రి కళారూపాల నిర్వహణ కమిటీ కార్యదర్శి ఎం.మురళీకృష్ణ కోరారు. బుధవారం బ్రోచర్‌ను విడుదల చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సత్యనారాయణపురం గిరి వీధిలో శ్రావణి అపార్ట్మెంట్స్ వినాయకుడు గుడి వద్ద సాయంత్రం 6 నుంచి 10 గంటల వరకు కళారూపాల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంప్రదాయ కళలు, ఇతర అనేక కళారూపాలు ఈ మధ్యకాలంలో అంతరించిపోతున్నాయని అన్నారు. అంతేగాక ఆయా కళా రూపాల్లో ప్రతిభ కల్గిన బాలబాలికలు వారిలో ఉన్న కళా రూపాలను ప్రదర్శించడానికి ప్రభుత్వాలు సరైన వేదికలను కల్పించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇ మోహనాచారి, ముత్తయ్య, టి.ప్రవీణ్, ఎం.బాబురావు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభా వేదికపై విద్యార్థులకు పోటీలు

- ప్రత్యేక ఆకర్షణగా జెవివి ప్రదర్శన
- ఆకట్టుకుంటున్న ప్రజాశక్తి బుక్‌హౌస్ స్టాల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పుస్తక మహోత్సవం విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పుస్తక మహోత్సవ్‌లోని రెండు వేదికల్లో ఒకటి గొల్లపూడి మారుతీరావు వేదికపై సాహిత్య కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు జరుగుతున్నాయి.

రెండోది ప్రత్యేకంగా పిల్లల కోసం ఏర్పాటు చేశారు. ప్రతిభా వేదికపై చిన్నారుల కోసం ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈసారి పుస్తక మహోత్సవ్‌లోని ప్రతిభా వేదికపై వివిధ కార్యక్రమాలను విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ సభ్యులైన జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎ సహకారంతో నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు ప్రశ్నించేతత్వం, ఆలోచనలను పెంపొందించేవిధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. బుధవారం ప్రతిభా వేదికపై ప్రముఖ మేజిషియన్ కాటూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మ్యాజిక్ - లాజిక్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో తెలివితేటలు పెరగడంతో పాటు ఆసక్తి, ఆలోచనల కలికగించే విధంగా ప్రశ్నించే తత్వం పెంపొందించే విధంగా వివిధ మ్యాజిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

శాస్త్రీయ విజ్ఞాన ప్రదర్శన

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శాస్త్రీయ విజ్ఞాన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటుంది. గాజు పెంకులపై నడవడం, మేకులపై నుంచోవడం వంటి అంశాలను జన విజ్ఞాన వేదిక శాస్త్రీయంగా చేసి చూపిండంతో ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. అంతేకాకుండా గాజు పెంకులపై నడుస్తున్నా ఎందుకు గుచ్చుకోవడం లేదు. ఇలా ఎందుకు జరుగుతుంది అంటూ పలువురు ప్రశ్నించుకుని వారి వద్ద నుండి విషయాలను అడిగి తెలుసుకుంటున్నారు. అలాగే మేకులపై కూడా నుంచున్నా కాలికి గుచ్చుకోకుంవా ఎలా ఉంటుందో శాస్త్రీయంగా చేసి చూపిస్తున్నారు. ఈస్టాల్స్ నందు అవగాహణ కల్పించడంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జి.మురళీధర్, రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాస్‌తో పాటు జెవివి యూత్ మహేష్, రాజశేఖర్, శ్రావణి సౌమ్య, శ్రావ్య తదితరులు చిన్నారులకు విజ్ఞానం పెంపొందించే విధంగా కృషి చేస్తున్నారు. అలాగే పుస్తక మహోత్సవ్‌లోని స్టాల్ నెంబర్ 43లో జనవిజ్ఞాన వేదిక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈస్టాల్‌లో జన విజ్ఞాన వేదిక ప్రచురించిన 91 పుస్తకాలను ఉంచారు. విజ్ఞానం పెంపొందించుకునేందుకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయనని పలువురు అంటున్నారు.

ఆకట్టుకుంటున్న ప్రజాశక్తి బుక్‌హౌస్ స్టాల్

పుస్తక మహోత్సవ్‌లో ప్రజాశక్తి బుక్ హౌస్ స్టాల్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇక్కడ చిన్నపిల్లలతో పాటు అన్ని రకాలైన పుస్తకాలు ఉన్నాయి. సైన్సు సబ్జెక్టుకు సంబంధించిన పుస్తకాలు, చరిత్ర, అభ్యుదయ సాహిత్య కేంద్రంగా అన్ని పుస్తకాలను ఇక్కడ ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. పుస్తక మహోత్సవ్‌లోని స్టాల్ నెంబర్ 48, 49, 50, 51, 52 స్టాల్స్‌లో ఏర్పాటుచేశారు. చరిత్ర, సామాజిక, రాజకీయ విశ్లేషణకు సంబంధించిన పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంంధించి సిద్ధమయ్యేందకు విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాలైన పుస్తకాలు లభ్యమవుతున్నాయి.

సమకాలీన అంతర్జాతీయం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు

ప్రతిభా వేదికపై మ్యాజిక్ ప్రదర్శన

దాములూరులో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-నందిగామ: కూడలి సంగమేశ్వరస్వామి తిరునాళ్ల మరో రెండు రోజుల్లో ప్రారంభమవుతున్నా దాములూరు గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. దాములూరు గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తుంది. మురుగు కాలవలు ఆధ్వానంగా ఉన్నాయి. తారు రోడ్డు పక్కన చెత్త కుప్పలు దర్శనమిస్తుండటంతో దుర్గంధ వాసన వెదజల్లుతుంది. గ్రామంలో సుమారు రెండు వేల జనాభా ఉన్నారు. దళితవాడలో సిమెంటు రోడ్డుపై మురుగు నీరు పారుతున్నా పట్టించుకోవటం లేదు. ఎక్కడ చూసినా చెత్తా చెదారం పేరుకుపోయి అధ్వానంగా ఉంది. కూడలి తిరునాళ్లలో షాపుల వేలం పాట ద్వారా దాములూరు గ్రామ పంచాయతీకి రూ.2.50 లక్షలు ఆదాయం వచ్చింది. గ్రామ పంచాయతీకి నిధులు వచ్చినా పారిశుధ్యం గురించి పట్టించుకోవటం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కూడలి తిరునాళ్ల ప్రారంభమవుతున్నా తొర్రగుడిపాడు-దాములూరు రహదారి గుంతలు పడి అధ్వానంగా ఉంది. కిలో మీటరు పైబడి రహదారి పూర్తిగా ధ్వంసమైంది. ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లడానికి వీల్లేని విధంగా ఉంది. దాములూరు నుండి కూడలి వెళ్లే రహదారిపై బ్రిడ్జి చప్టాల వద్ద గుంతలు పడి వాహనాలు వెళ్లటానికి ఇబ్బందికరంగా మారింది. తిరునాళ్లకు పెద్ద సంఖ్యలో యాత్రికులు వచ్చే అవకాశం ఉన్నా అధికారులు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. మున్నేరులో జల్లు స్నానాలు చేయడానికి నీళ్ల అందుబాటులో లేవు. ఆలయ కమిటీ వారు యాత్రికులకు ఏర్పాట్లు చేయటంలో ఆలసత్వం వహిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై నందిగామ ఎంపిడిఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ షాపుల వేలం ద్వారా వచ్చిన నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు.

కృష్ణవేణి విగ్రహానికి నూతన సొబగులు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

ప్రకాశం బ్యారేజ్ వద్ద గల కృష్ణవేణి విగ్రహానికి మహానాశికం కలశంలకు మరమ్మతులు చేసి పూర్వ వైభవాన్ని తీసుకురానున్నట్లు జిల్లా కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కష్ణవేణి విగ్రహం మహానాశికం మరమ్మతులపై బుధవారం దుర్గగుడి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1992 పుష్కరాల సందర్భంగా 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన కష్ణవేణి విగ్రహం పరిసర ప్రాంతాల కట్టడాలు ఇప్పటివరకు ఎటువంటి మరమ్మతులు జరగకపోవడం, రంగులు వెలిసిపోవడంతో కళా విహీనంగా మారాయన్నారు. సిఎం ఆదేశాల మేరకు శిల్ప కళలో ప్రావీణ్యత గల శిల్పుల పర్యవేక్షణలో కనకదుర్గమ్మ దేవస్థానానికి సంబంధించి సుమారు రూ.5 లక్షల నిధులతో కృష్ణవేణి విగ్రహం మహానాశకం కలశం పట్టీలు హంసలకు మరమ్మతులు నిర్వహించి పూర్వ వైభవాన్ని

తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంద్రకీలాద్రిపై నిర్మించిన చైనా వాల్ పటిష్టతపై సంబంధిత అధికారులను సంప్రదించి సిఎంకు నివేదిక సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి ఇఇ డి.భ్రమరాంబ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎల్.రామ, ప్రకాశం బ్యారేజి జెఇ వి.దినేష్, లాక్ సూపరింటెండెంట్ ఎ.సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

19, 20 తేదీల్లో చేనేత వస్త్ర ప్రదర్శన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

కంకటాల ఆధ్వర్యంలో ఈ నెల 19, 20 తేదీల్లో చేనేత వస్త్ర ప్రదర్శన నగరంలోని హోటల్ ఫార్చ్యూన్ మురళిలో నిర్వహించనున్నట్లు కంకటాల షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ కంకటాల మల్లిఖార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రదర్శనలో హ్యాండ్‌వోవెన్ చీరలు, ఉంటాయని ఎగ్జిబిషన్‌తో పాటు సేల్ కూడా ఉంటుందన్నారు. రూ. 5 వేల నుండి మూడు లక్షల వరకు విలువైన చీరలు ఉంటాయన్నారు. కాంచీపురం, బనారసి, పైథాని, ఆర్గాంజ, పటోలా, జమానీ, కోట వంటి వివిధ రకాలైన నేతల్లో మాస్టర్ ఫీస్ చీరలను ప్రదర్శనలో ఉంచనున్నట్లు తెలిపారు. రానున్న పండుగల సందర్భంగా నగర మహిళలకు సరికొత్తగా చీరలను అందించాలనే ఉద్దేశంతోనే ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ప్రదర్శన ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.